# స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 7 : ఎన్నికల నియమాలను అమలు చేస్తూ ప్రజలు పూర్తి స్వేచ్ఛతో ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత కల్పిస్తూ, అక్రమ డబ్బు, గుడుంబాను నివారించడం ఎన్నికల అధికారుల ముఖ్యవిధి అని, ఇందుకోసం గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం పని చేయాలని, అక్రమ రవాణాను నిరోధించటం కోసం పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎస్పీ మనోహర్‌తో కలిసి పోలీస్, అటవీ, జీఎస్టీ కమర్షియల్ ట్యాక్స్, రవాణా, ఎక్సైజ్ శాఖల అధికారులతో జిల్లా ఎన్నికల్లో పటిష్ట నిఘా ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ మద్యం, నార్కోటిక్ పదార్థాలు, గుడుంబా, రసీదులు లేని విలువైన ఆభరణాలు, అక్రమ డబ్బు ఎట్టిపరిస్థితుల్లో సరఫరా, రవాణా జరగడానికి వీలులేదన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దీన్, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ వెంకటయ్య, డీటీవో గోవిందరాజులు, ఎలక్షన్ తాసీల్దార్ జాకిర్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల నియమాలతో విధులు నిర్వర్తించాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 7 : ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. శనివారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది అందరూ కమిషన్ ఆధీనంలో పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో దాదాపుగా 5వేల మంది ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. దివ్యాంగులైన 15,336 మంది ఓటర్లున్నారని, 80 ఏండ్లు దాటిన 9,161 మంది ఓటర్లు ఉన్నారన్నారు. సమావేశంలో డీపీవో కృష్ణ, జిల్లా ట్రైనర్స్ చంద్రశేఖర్ బాలరాజు, ఈడీఎం నరేశ్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన జడ్జి



సబ్‌జైల్‌ను తనిఖీ చేస్తున్న జడ్జి సబిత

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 7 : జిల్లా కేంద్రంలో రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సబిత శనివారం సబ్‌జైల్‌ను తనిఖీ ఈచేశారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి రాజేశ్‌బాబు సమక్షంలో స్థానిక కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని అప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతామన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వైద్యశిబిరం

బిజినేపల్లి, అక్టోబర్ 7: రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం మండలంలో లూర్దునగర్ ప్రశాంత నిలయం వృద్ధాశ్రమంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు వైద్యాధికారి శివకుమార్ బృందంచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెల్ అథారిటీ, జడ్జి సబిత హాజరయ్యారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి మౌనిక, మధుసూదన్‌రావు, శ్రీరామ్, భవానిబాయి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

తాడూరు, అక్టోబర్ 7 : మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీపీ శ్రీదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో విండో చైర్మన్ ఎండి.సమ్మద్‌పాషా, వైస్ ఎంపీపీ శివలీల, ఎంపీడీవో గంగామోహన్‌తో పాటు పీఆర్ ఏఈ ఉపేందర్‌రెడ్డితో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## శనేశ్చరుడికి ప్రత్యేక పూజలు

బిజినేపల్లి, అక్టోబర్ 7 : మండలంలోని నందివడ్డెమాన్‌లో వెలిసిన నందీశ్వరుడికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై శనేశ్చరుడికి తిలతైలాభిషేకం చేశారు. శనివారం భాద్రపద మాసం అష్టమి నవమి తిథి రావడంతో శ్రీ సార్థసప్త జేష్టమాత సమేత శనేశ్చరుడికి ప్రత్యేకంగా పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథశాస్త్రి ఆలయ చైర్మన్ గోపాలరావు, సర్పంచ్ వంగ సుదర్శన్‌గౌడ్, కమిటీ సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

తిమ్మాజిపేట, అక్టోబర్ 7 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ,సీనియర్ విద్యార్థులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్ విద్య కీలకమని ఇక్కడ చక్కగా చదివి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం సత్యనారాయణశెట్టి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


తేది: 07-10-2023

**బహిరంగ ప్రకటన**

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల శాఖ, శ్రీ అంగోత్ మోతీలాల్ తండ్రి శ్రీ లక్ష్మణ్ యొక్క ఫైల్ నం. 7001290000611ను లీగల్ ఒపీనియన్ కొరకు నాకు అప్పగించినదని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేస్తున్నాను. దాఖలు చేసిన డాక్యుమెంట్లలో లింక్ డాక్యుమెంట్ల సర్టిఫైడ్ కాపీ అనగా నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట్ టౌన్, మండలం & మున్సిపాలిటీ సర్వే నం. 323/AC లో గల 161.33 చ.గజాలు లేదా 135.24 చ.మీటర్ల విస్తీర్ణం, మిగిలిన ఖాళీ ప్లాట్ నం. 72 మొత్తం, ఉత్తరం: ప్లాట్ నం. 71, దక్షిణం: 30అ. వెడల్పు రోడ్, తూర్పు: 25అ.వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నం. 59 హద్దులుగా గల ఆస్తికి సంబంధించి శ్రీమతి అనుపతి రేణమ్మ పేరున MA సయీద్ ఎగ్జిక్యూట్ చేసిన నం. 1864/2005 తేది: 08.11.2005 కలిగిన సేల్ డీడ్ ఉన్నది. విచారణ సమయంలో ఒరిజినల్ పోయినదని తెలియజేశారు.

డాక్యుమెంట్ల అక్రమ స్వాధీనంలోగల వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని ఇందుమూలంగా సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. పోయిన డాక్యుమెంట్ ఆధారంగా పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు ఏవైనా వ్యవహారాలు కుదుర్చుకుంటే వారి స్వంత నష్టపూచీపై చేసినట్లవుతుంది మరియు అటువంటి వ్యవహారాలు పరిగణించబడవు.

పై డాక్యుమెంట్ ఎవరికైనా దొరికితే ఈ నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ చిరునామాలో వాటిని అందజేయాలి.

సదరు ఆస్తిపై ఎవరికైనా ఏదేని క్లెయిమ్/ప్రయోజనం/వివాదం ఉన్నట్లయితే నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ సంతకందారుకు తెలియజేయాలి. లేనిచో సదరు ఆస్తిపై తదుపరి క్లెయిమ్ అనుమతించబడదు.

**సం/- T.N. హరిప్రియ**, అడ్వకేట్
కౌన్సెల్ ఫర్ LICHFL HYA 0006
ఇం.నెం. 2-17-76/2/46, రాఘవేంద్రనగర్ కాలనీ,
సర్వే ఆఫ్ ఇండియా ఎదుట, ఉప్పల్ రోడ్,
హైదరాబాద్-500 039, **ఫోన్: 9848219788.**


## గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

తిమ్మాజిపేట, అక్టోబర్ 7 : మండలంలో గృహలక్ష్మి పథకం సొంతింటి కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు శనివారం ప్రొసీడింగ్‌లు అందజేశారు. బిజినేపల్లి జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పంపిణీని ప్రారంభించగా, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి మొదటగా గుమ్మకొండకు చెందిన 25 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేసిన ధృవీకరణ పత్రాలను అందజేశారు. మైనార్టీ సంక్షేమంలో భాగంగా మండల కేంద్రానికి చెందిన 9 మంది మైనార్టీ మహిళలకు ఎమ్మెల్యే కుట్టుమిషన్లు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కరుణశ్రీ, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

**WANTED**

★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.

NT-310345

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOT FOR SALE**

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.

NT-1932-All

**WANTED**

★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.

NT-318339

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794


## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 7 : ప్రతివిద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి డాక్టర్ నారాయణస్వామి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎర్రగడ్డకాలనీలో బీసీ కళాశాల వసతిగృహంలో విద్యార్థినులకు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యార్థులను పరీక్షించి పలు సూచనలు, సలహాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉండేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తరంగిణి, హెల్త్ సూపర్ వైజర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్లు రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మాసిస్ట్ ఉన్నచోటే ఆరోగ్యం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 7 : ఫార్మసిస్టు ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడ ఉంటుందని టీఎన్‌జీవో మెడికల్ ఫోరం అధ్యక్షుడు సంజయ్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఫార్మా సొసైటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నేపథ్యంలో మా ప్యానెల్ సభ్యులను గెలిపించాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వచ్చిన టీఎన్‌జీవో మెడికల్ ఫోరం అధ్యక్షుడు సంజయ్‌రెడ్డి, శ్రీనివాస్, తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్టుల జిల్లా అధ్యక్షుడు సురేశ్ హాజరై మాట్లాడారు. తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో మా ప్యానెల్ సభ్యులను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్యానెల్ మ్యానిఫెస్టోను పాత కలెక్టరేట్ ఎదుట విడుదల చేశారు. ప్రభుత్వ ఫార్మసీ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

తాడూరు, అక్టోబర్ 7 : మండలంలోని పాపగల్‌కు చెందిన చిక్కొండ్ర మల్లమ్మ, రమాదేవీలకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యార రమేశ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ తదితర చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జలీల్, రాజుగౌడ్ ఉన్నారు.


**REQUIREMENT OF OUT SOURCING STAFF FOR GOVERNMENT MEDICAL COLLEGE - NAGARKURNOOL**

| S. No. | Designation | Qualification |
|---|---|---|
| 1. | Lab Technicians | 1. Must have degree / Diploma in B.Sc MLT or DMLT from recognised university. Must be registered with Telangana Para Medical Board. |
| 2. | Store Keeper Cum Clerk Cum Computer Operator/ Data Entry Operator/Record Clerk/ Record Assistant | 1. Degree from a recognised University. 2. Should possess a speed of not less than 8000 key depressions per hour. 3. Experience in Store Keeping will be preferred. |
| 1. Must have passed Intermediate examination or any equivalent qualification (3-8) | | |
| 3. | Darkroom Assistants/ Digital Imaging Technology | 2. Diploma Certificate in Dark Room Asst. with Telangana State Para Medical Board Recognisation. |
| 4. | Radiography Technician | 2. Diploma Certificate in Radiographic Asst. with Telangana State Para Medical Board Recognisation. |
| 5. | ECG Technician | 2. Diploma Certificate in ECG Technician with Telangana State Para Medical Board Recognisation. |
| 6. | CT Scan | 2. Diploma Certificate in CT SCAN Technician with Telangana State Para Medical Board Recognisation. |
| 7. | Anesthesia Technician | 2. Diploma Certificate in Anaesthesia Technician with Telangana State Para Medical Board Recognisation. |
| 8. | Dhoby Packers | 2. Must have experience for one year in the relevant Location / Hospitals / Colleges/ Education Institutes) |
| 1. Must have passed 10th class examination or its equivalent qualification (9-13) | | |
| 9. | Electrical Foreman | 2. ITI Certificate in Electrician 3. 3 Years experience in recognised organisation. |
| | Electrician | 2. ITI Certificate in Electrician with Registration license. |
| 10. | Plumber | 2. ITI Certificate in Plumber. |
| 11. | Theatre Assistants | 2. Must possess First Aid Training Certificate given by Institute. |
| 12. | Gas Operator | 2. Training Certificate in manifold operation in Gas Plant having 100 beds |
| 13. | Ward Boys/Sub Staff | 2. Must possess First Aid Training Certificate given by Institute. |

**Sai Security Services**
**Add:** H.No 3-61, Palem,Village, Bijinapally Mandal, Nagarkurnool Dist., T.S.
**Contact : +91 9346601174, Email : info@saigroup.co**